విద్యార్థులను సత్కరించిన ఎమ్మెల్యే

విద్యార్థులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

మక్తల్ టౌన్, మే 16: రెండో జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఉషా చాంపియన్ షిప్‌కు ఎంపికైన మక్తల్ డ్రాగన్ కరాటే క్లబ్ విద్యార్థులను గురువారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తన నివాస గృహంలో అభినందించారని డ్రాగన్ కరాటే క్లబ్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు శాలంబింగ్ ఉమర్ పేర్కొన్నారు. మే 18న నిజాంబాద్‌లోని టీటీడీ కల్యాణమండపంలో జరగబోయే రెండో జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఉషా చాంపియన్ షిప్‌కు 14ఏండ్ల బాలుర విభాగంలో మక్తల్‌కు చెందిన శ్రీనివాస్ ఎంపికయ్యారని, మక్తల్ ప్రాంత విద్యార్థులు అనేక క్రీడల్లో రాణిస్తున్నందుకు గర్వంగా ఉందని అన్నారు. అనంతరం చాంపియన్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థిని ఎమ్మెల్యే సత్కరించారు. కార్యక్రమంలో అమ్రేశ్, అంజన్న ప్రసాద్, సలీం, అశోక్ ఉన్నారు.

ధాన్యం సేకరణ లక్ష్యాన్ని చేరుకోవాలి

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

- నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, మే 16 : జిల్లాకు నిర్దేశించిన వరి ధాన్యం సేకరణ లక్ష్యాన్ని చేరుకోవాలని కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో సివిల్ సప్లై, డీఆర్డీవో, పీఏసీఎస్, మార్కెటింగ్ శాఖ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం వివరాలు అడిగి తెలుసుకున్నారు. లక్ష్యం పూర్తయితే కేంద్రాలను మూసివేయాలని చెప్పారు. జిల్లాలో ఇంకా 4వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని వ్యవసాయశాఖ అధికారి తెలిపారు. ప్రస్తుతం వర్షం కురిసే అవకాశం ఉందని, రైతులకు అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. సీఎంఆర్ రైస్ అప్పగించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే మిల్లర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సివిల్ సప్లై డీఎం దేవదాస్, డీఎస్‌వో సుదర్శన్, డీఆర్డీవో రాజేశ్వరి, డీటీ కాళప్ప పాల్గొన్నారు.

ప్రగతి పనులు పూర్తి చేయాలి

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన మౌలిక వసతుల నిర్మాణ పనులను ఈనెలాఖరులోపు పూర్తి చేయాలని కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ 30లోపు పాఠశాలల్లో వివిధ నిర్మాణ, మరమ్మతు పనులను పూర్తి చేస్తే, జూన్ మొదటి వారంలో పాఠశాలలకు రంగులు వేయాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో మండలాల వారీగా నిర్మాణ పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ప్రారంభించని పనులను రెండు రోజుల్లో ప్రారంభించాలన్నారు. ఎలాంటి సమస్యలు వచ్చినా సమన్వయం చేసుకొని పూర్తి చేసేలా అధికారులు కృషి చేయాలని చెప్పారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, డీఆర్డీవో రాజేశ్వరి, సీపీవో జీవరత్నం, అడిషనల్ డీఆర్డీవో అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న రెవెన్యూ కలెక్టర్ మోహన్‌రావు

కొనుగోలులో ఇబ్బందులు రానీయొద్దు

మహమ్మదాబాద్, మే 16: ఉమ్మడి గండీడ్ మండలంలోని వెంకట్‌రెడ్డిపల్లిలో గురువారం జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ మోహన్‌రావు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కొనుగోలులో ఇబ్బందులుంటే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయం లో జనరల్ విజిట్‌లో భాగంగా రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో తాసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.69 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS Br.Mahabubnagar. ...Disputant
And
T. Vishal and others ...Opponents
To **NOTICE**
1) T. Vishal S/o T. Linga Reddy, aged 31 years, Occ: Director of V and V Motors Pvt. Ltd., at Plot No.1 & 3, Survey No.3/A, Opp: SVS Medical College, Yenugonda, Mahabubnagar, R/o H.No.5-7-71, Khaleel Wadi of Nizamabad town &Dist.
3) K. Vijay Kumar S/o K. Venkat Rathna Reddy, aged 39 years, Occ: Director of V and V Motors Pvt. Ltd., at Plot No.1 & 3, Survery No.3/A, Opp: SVS Medical College, Yenugonda, Mahabubnagar, R/o H.NO.3-42, Palepalle (V). Doma (M), Rangareddy Dist. Opponents
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Maha bubnagar on **25-05-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

PUBLIC NOTICE
NOTICE is hereby given to the public at large that our Client has instructed us to investigate the title of agricultural patta land of Ac. 2.24 Guntas in sy. no. 203/E in Peddayapalle Village, Balanagar Mandal, Mahabubnagar District, more particularly described in the schedule below ("Property") owned by Jarpula Hasli, W/o. Jarpula Chandru bearing Khata Number 360 having acquired the same under Gift Settlement Deed dated October 25, 2000 bearing document number 2304/2000 registered at SRO Jedcherala executed by Jarpula Tavurya in her favour.
Any person including any banks, financial institutions, entity, having any valid and legal claim/s or right/s or title or demand or interest in respect of the subject Property or any part thereof, by way of inheritance, share, sale, mortgage, lease, sub lease, easement, assignment, development rights, any agreement, power of attorney, lis pendens, stay order, attachment, decree, lien, charge, license, gift, possession or encumbrance howsoever or otherwise is hereby required and called upon to intimate (in writing) to the undersigned within 5 (five) days from the date of publication of this notice of his/her such claim, if any, with certified copies of all supporting documents, failing which the claims, if any, of such person shall be treated as waived and not binding on our Client.
Schedule
Agricultural Patta land of Ac. 2.24 Guntas in Survey number 203/E (out of Ac 7.31 Guntas in sy.no. 203) in Peddayapalle Village, Bala nagar Mandal, Mahabubnagar District, Telangana and bounded as follows: **NORTH:** Land in Sy.No. 203 owned by Mangli **SOUTH:** Land in Sy.No. 201 **EAST:** Land in Sy.No. 200 **WEST:** Road to Chintalkunta Thanda
Mrs. Meera A. Jaiswal.,
Advocate
#201, Nirmitee's Landmark, MLA Colony, Road No.12, Banjara Hills, Hyderabad-500034 **(Phone +91-9949596968)**

ప్రహరీ కూల్చివేతపై కలెక్టర్‌కు ఫిర్యాదు

మక్తల్ టౌన్, మే 16: మక్తల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రహరీ కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పాఠశాల జీహెచ్ఎం అనిల్ గౌడ్ గురువారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మక్తల్‌లో విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలకు ఆనుకొని ఉన్న అభ్యాస పాఠశాల భవనానం కూల్చివేత సందర్భంగా గుర్తుతెలియని వ్యక్తులు జిల్లా పరిషత్ బాలుర, రఘునాథ పాఠశాల ప్రహరీ, గోడౌన్ సైతం కూల్చివేశారని తెలిపారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.156 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS Br.Mahabubnagar. And ... Disputant
V. Vanaja and others ...Opponents
To **NOTICE**
1. V. Vanaja W/o Venkataiah goud, aged 53 years, Occ: Telugu Pandit, O/o Z.P.H.S at Vepur (V), Hanwada (M), Mahabubnagar Dist., R/o H.No.8-1-78/F, Jagadamba Colony, Mahabubnagar town & Dist.,
2. K. Venkataiah Goud, S/o K. Ramchandraiah Goud, aged 56 years, Occ: Telugu Pandit, O/o Z.P.H.S. at Vepur (V), Hanwada (M), Mahabubnagar (D), R/o H.No. 8-1-78/F, Jagadamba Colony, Mahabubnagar town & Dist., R/o 8-1-78/F, Jagadamba Colony, Mahabubnagar Town.
6. V. Shailaja D/o V. Eshwaranada Goud, aged 51 years, Occ: T elugu Pandit, O/o Z.P.H.S. at Koilkonda (V&M), Mahabubnagar (D), R/o H.No.4-100/19/A/2, Santhosh Nagar Colony, Yenugonda, Mahabubnagar Town & Dist.
7. K. Brahmaiah S/o K. Mogulappa, aged 45 years, Occ: Secondary Grade Teacher, O/o Upper Primary School at Shaikpally (V), Hanwada (M), Mahabubnagar (D), R/o H.No.22/A/1, New Premnagar of Mahabubnagar Town & Dist., ...Opponents
Claim for Recovery of Rs. 15,88,882/- (Rupees of Fifteen lakhs eighty eight thousand eight hundred eighty two only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **25-05-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

బోనస్ అంతా బోగస్

- రైతు వ్యతిరేకి కాంగ్రెస్
- ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి
- రూ.500 బోనస్ ఇవ్వాలని బీఆర్ఎస్ నేతల నిరసన

దేవరకద్రలోని తాసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దేవరకద్ర, మే 16 : రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు రైతు వ్యతిరేకిగా మారిందని.. కర్షకులను అనేక కష్టాలకు గురిచేస్తున్నదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జెట్టి నర్సింహారెడ్డి అన్నారు. గురువారం పార్టీ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి తాసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జెట్టి నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు రైతులకు అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక పంటలు ఎండిపోయినా కనీసం పట్టింపులేదన్నారు. వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి నేడు ఉలుకూ, పలుకు లేకుండా కాస్తో కూస్తో పండిన ధాన్యాన్ని కూడా కొనకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుభరోసా కింద ఏడాదికి రూ.15వేలు ఇస్తామని, కేసీఆర్ సర్కారులో ఇచ్చిన సాయం కూడా ఇవ్వలేక ప్రభుత్వం చేతులెత్తేసిందని విమర్శించారు. రుణమాఫీ చేస్తామని చెప్పి మొండి చేయి చూపారన్నారు. కర్షకులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ తిరుపతయ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు డోకూర్ నరేందర్‌రెడ్డి, కొండారెడ్డి, రాజు, బాలరాజు, ఆంజనేయులు, షరీఫ్, గౌస్, కేబీఆర్ గౌడ్, రాము, రాందాస్, మజోరొ ట్దీన్, యుగందర్‌రెడ్డి, శివానంద్ పాల్గొన్నారు.

ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి

దేవరకద్ర, మే 16 : మండలంలో జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించాలని ఎంపీడీవో శ్రీనివాసులు సూచించారు. గురువారం మండలంలోని కోయిల్‌సాగర్ ఎడమ కాల్వలో పిచ్చిమొక్కల తొలగింపు పనులను ఎంపీడీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 2,550 మంది కూలీలు పనిచేస్తున్నారన్నారు. పని ప్రదేశంలో అన్ని సౌకర్యాలు కల్పించాలని చెప్పారు.

కూలీల సంఖ్య పెంచాలి..

భూత్పూర్, మే 16 : ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని ఎంపీడీవో ప్రభాకరాచారి కోరారు. గురువారం ఆయన ఎంపీడీవో సమావేశ హాలులో సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఎం విమల, ఈసీ శ్రీనివాసులు, టీఏలు, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో శ్రీనివాసులు

ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

- కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్ అర్బన్, మే 16: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ రవినాయక్ ఆదేశించారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయానికి సీఎం కార్యాలయం నుంచి వచ్చిన మీసేవ, ధరణి పెండింగ్ దరఖాస్తులు, ఇసుక పెనాల్టీలు, లే అవుట్ అనుమతులు తదితర అంశాలపై ఆర్డీవో, తాసీల్దార్‌లతో, రెవెన్యూ అధికారులతో వెబెక్స్ ద్వారా సమీక్షించారు. ఇసుక అక్రమ రవాణాపై, మైనింగ్ అధికారులు తనిఖీలు చేపట్టి, జరిమానా విధించాలని ఆదేశించారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలి..

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టవలసిన కనీస మౌలిక వసతుల పనులను పాఠశాలలు ప్రారంభం నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో వెబెక్స్ ద్వారా ఎంపీడీవో, ఎంఈవో, ఇంజినీరింగ్, నోడల్ అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలతో పనుల ప్రగతిని సమీక్షించారు. 25శాతం నిధులు ఎంపీడీవోలకు విడుదల చేశామని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో నిర్వహించే పనులు నాణ్యతగా ఉండాలని, సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. విద్యార్థులకు స్కూల్ యూనిఫాం క్లాత్ ఈనెల 18న వస్తుందని, జిల్లా విద్యా శాఖ అధికారి రవీందర్ తెలిపారు. ఎంఈవోలు మండలంలో గుర్తించిన మహిళా సంఘాల ద్వారా కుట్టించి ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ కలెక్టర్ మోహన్‌రావు పాల్గొన్నారు.

డెంగీని తరిమికొడదాం

డెంగీ నియంత్రణపై ప్రతిజ్ఞ చేస్తున్న డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి

నారాయణపేట టౌన్, మే 16: డెంగీ వ్యాధి నియంత్రణకు అందరూ కృషి చేయాలని డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి అన్నారు. గురువారం జాతీయ డెంగీ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దోమల నివారణకు ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలన్నారు. డెంగీ కారక దోమలు పగటిపూట మాత్రమే కుడుతాయన్నారు. ప్రతి ఆశ కార్యకర్త, ఆరోగ్య సిబ్బంది దోమల వలన కలిగే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రోగ్రాం అధికారి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానల్లో డెంగీ నిర్ధారణ పరీక్షలు, చికిత్స అందుబాటులో ఉన్నాయన్నారు. అనంతరం సబ్‌యూనిట్ అధికారి అశోక్‌కుమార్ డెంగీ వ్యాధి నియంత్రణపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీఐవో డా.శైలజ, టీబీ పీవో సాయిరాం, డీపీవో భిక్షపతి, ఎంఎల్‌హెచ్‌పీలు డా.శృతి, డా.నవ్యదీప్తి, డా.చందన, ఎంపీహెచ్‌ఈవో గోవిందరాజు, విజయ్‌ప్రకాశ్ ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, మే 16: మండల కేంద్రంలో గురువారం వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతీయ డెంగీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నవాబ్‌పేట వైద్య సిబ్బంది ప్రభుత్వ దవాఖాన నుంచి గ్రామ వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. డెంగీ వ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి నరేశ్‌చంద్ర, సిబ్బంది రాములు, బాలమ్మ, కళమ్మ, శ్రీనివాస్, శరభ లింగం, రాఘవేందర్, వినోద్, పుష్ప, ఇందిర, కృష్ణ వేణి, శకుంతల పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి..

భూత్పూర్, మే 16 : డెంగీవ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి అబ్దుల్ రబ్బు అన్నారు. గురువారం జాతీయ డెంగీ నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. వర్షాకాలం నేపథ్యంలో దోమలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇండ్లల్లో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో అయూబ్‌ఖాన్, సూపర్‌వైజర్లు యాదమ్మ, సుధాకర్, హెల్త్ అసిస్టెంట్లు ప్రమోద్, శ్రీనివాసులు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరులో..

ఊట్కూర్, మే 16: సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యురాలు భవాని అన్నారు. గురువారం జాతీయ డెంగీ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ఊట్కూర్, పులిమామిడి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భవాని మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, అప్పుడే దోమలు రాకుండా ఉంటాయని, తద్వారా వ్యాధుల బారిన పడకుండా ఉంటమన్నారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో విజయకుమార్, సూపర్‌వైజర్‌లు మణిమాల, నర్సింహులు, ఏఎన్ఎంలు శైలజ, కవిత, మహేశ్వరి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మక్తల్‌లో..

మక్తల్ టౌన్, మే 16: వ్యక్తిగత పరిశుభ్రతతోనే డెంగీ వ్యాధిని తరిమికొట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కర్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ తిరుపతి అన్నారు. నారాయణపేట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో గురువారం డెంగీ వ్యాధి – నివారణ చర్యలపై మక్తల్ పట్టణంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు దవాఖాన సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ డెంగీ లక్షణాల్లో తీవ్రమైన జ్వరం, శరీరంపై దద్దుర్లు, చర్మం ద్వారా రక్తస్రావం, తీవ్రమైన తలనొప్పి, కండరాల్లో సత్తువ లేకపోవడం, ఆకలి మందగించడం ప్రధానమైనవి అని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాగనూరులో..

మాగనూర్ మే 16: అవగాహనతో డెంగీ వ్యాధిని తరిమికొడదామని డాక్టర్ నాగజ్యోతి అన్నారు. జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బస్టాండ్ చౌరస్తా వరకు డెంగీ నివారణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మండల వైద్యాధికారి నాగజ్యోతి మాట్లాడుతూ.. ఎడీస్ దోమ కాటు వల్ల డెంగీ వస్తుందన్నారు. ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నీటి నిల్వ ఉండకూడని , అలా ఉంటే దోమలు వృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రజలు దోమ తెరలు వాడటం తోపాటు చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకోవడం వల కూడా డెంగ్యూను నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ టౌన్ : అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

ఊట్కూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

హత్యచేసిన వారిని శిక్షించాలి

మూసాపేట(అడ్డాకుల), మే 16 : మహబూబ్‌నగర్ రూరల్ మండలం బండమీదిపల్లి వద్ద ఉన్న మల్లికార్జున వైన్స్ దుకాణ నిర్వాహకులు దాడి చేసి తన కుమారుడిని చంపారని, వారిని వెంటనే రిమాండ్‌కు తరలించి శిక్షించాలని గురువారం మృతుడు శ్రీకాంత్ తల్లిదండ్రులు గ్రామస్తులతో పాటు కలిసి జిల్లా అదనపు ఎస్పీ రాములు కలిసి వినతిపత్రం అందజేశారు. అడ్డాకుల మండలం బలీద్‌పల్లికి చెందిన శ్రీకాంత్ గత నెల 26న మహబూబ్‌నగర్ శివారులోని బండమీదిపల్లిలోని సాయి మల్లికార్జున వైన్స్‌లో బీర్లను అడిగినందుకు తన కుమారుడిపై దాడి చేయడంతో మృతిచెందాడని, దాడిచేసిన వారిని శిక్షించాలని కోరారు.అరుణ్‌కుమార్‌రెడ్డి,కృష్ణారెడ్డి, బబ్లూ, వెంకటేశ్, శివశంకర్‌తోపాటు వారి అనుచరులపై చర్యలు తీసుకోవాలన్నారు.

వ్యక్తి అదృశ్యం

భూత్పూర్, మే 16: మున్సిపాలిటీలోని అమిస్తాపూర్‌కు చెందిన యువకుడు బోడ మహేష్(32) ఈనెల 14వ తేదీ నుంచి కనిపించడంలేదని అతని భార్య భాగ్యలక్ష్మి గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని, రాత్రివేళ నిద్రపోకుండా ఉండేవాడని తెలిపారు. 14న మధ్యాహ్నం నుంచి కనిపించడం లేదని, ఎంత వెతికినా ఆచూకీ లేదని, ఆకుపచ్చ షర్ట్, బ్లాక్ ప్యాంటు ధరించాడని పేర్కొన్నారు. ఆచూకీ తెలిసిన వారు సెల్ నెంబర్ 87126 59350కు తెలియజేయాలని ఎస్సై కోరారు.

ఆన్‌లైన్ యాప్స్‌లో రుణాలు తీసుకోవద్దు: ఎస్పీ

నారాయణపేట, మే 16: ఆన్‌లైన్ రుణ యాప్స్ ద్వారా రుణాలు తీసుకోరాదని ఎస్పీ యోగేశ్ గౌతమ్ గురువారం ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు అనేక రకాలుగా ప్రజలను మోసం చేస్తున్నారని, ఆన్‌లైన్ రుణ యాప్‌లను ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకుంటే వ్యక్తిగత వివరాలను యాప్ నిర్వాహకులు తీసుకుంటారని తెలిపారు. అలాగే వేధింపులు ఉంటాయని, అలాంటి బాధితులు విషయాన్ని కుటుంబ సభ్యులకు, స్నేహితులకు తెలుపాలని, 1930 లేదా డయల్ 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

విత్తనాల కొనుగోలుపై అవగాహన ఉండాలి

- పేట జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్‌సుధాకర్

నారాయణపేట, మే 16: విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్‌సుధాకర్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన ఆధీకృత డీలర్ల ద్వారానే విత్తనాలు కొనుగోలు చేయాలని, బీజీ-3 పేరుతో చెలామణిలో ఉన్న హెచ్‌టీ పత్తి విత్తనాలు కొనడం, అమ్మడం, సాగు చేయడం నేరమని తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేశాక దుకాణదారుని పేరు, సీడ్ లైసెన్స్ నెంబర్, జీఎస్టీ నెంబర్ ఉన్న రశీదు మాత్రమే తీసుకోవాలని, రశీదుపై విత్తన కంపెనీ పేరు, విత్తన రకం పేరు, లాట్ నెంబర్, గడువు తేదీ, డీలర్ సంతకం తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. లూజుగా ఉన్న, పగిలిన పాకెట్లు, డబ్బాలలో ఉన్న విత్తనాలు కొనుగోలు చేయరాదని, దుకాణదారు ఇచ్చిన బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు దాచుకోవాలని తెలిపారు. జన్యు స్వచ్ఛత లోపాలు, మొలకశాతం తక్కువైనప్పుడు తగిన పరిహారం పొందవచ్చని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాలమూరు, మే16: మహబూబ్‌నగర్ పట్టణంలో శుక్రవారం ఉదయం 7నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు శ్రీనివాసకాలనీ, పద్మావతికాలనీ 11కేవీ ఫీడర్ మరమ్మతుల నిర్వహణ కారణంగా పద్మావతికాలనీ, శ్రీనివాసకాలనీ, అయ్యప్పగుట్ట ఏరియాలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మూడో టౌన్ ఏఏఈ భగవంతయ్య తెలిపారు. ఈ అంతరాయానికి పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

వినియోగదారులు సహకరించాలి..

నవాబ్‌పేట, మే 16: మండలంలోని కొల్లూరు, పోమాల సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 9నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ సంతోశ్ కుమార్ తెలిపారు. బాలానగర్ 33కేవీ సబ్‌స్టేషన్ నుంచి సరఫరా అయ్యే విద్యుత్ లైన్ల మరమ్మతుల కోసం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. ఆయా గ్రామాల్లోని రైతులు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

డయల్ యువర్ ఆర్ఎం..

పాలమూరు, మే 16: మహబూబ్‌నగర్ ఆర్టీసీ ప్రయాణికులకు శుక్రవారం సాయంత్రం 4నుంచి 5గంటల వరకు డయల్ యువర్ ఆర్ఎం ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు ఆర్.ఎం శ్రీదేవి గురువారం ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు సెల్ నెంబర్ 99592 26295ను సంప్రదించాలని పేర్కొన్నారు.

పీయూ అధ్యాపకుడికి డాక్టరేట్

విజయ్‌కుమార్‌కు పీహెచ్‌డీ పట్టాను అందజేస్తున్న రిజిస్ట్రార్ పవన్‌కుమార్, ఓఎస్‌డీ మధుసూదన్‌రెడ్డి

పాలమూరు, మే 16: పాలమూరు విశ్వవిద్యాలయం పరిధిలోని వనపర్తి పీజీ సెంటర్ మైక్రో బయాలజీ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న వి.విజయ్‌కుమార్ పీహెచ్‌డీ పూర్తి చేసిన సందర్భంగా గురువారం పీయూ వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్, రిజిస్ట్రార్ ప్రొ.పిండి పవన్‌కుమార్ డాక్టరేట్ పట్టాను అందజేసి, అభినందించారు. పీయూ ఓఎస్‌డీ డా.మధుసూదన్‌రెడ్డి పర్యవేక్షణలో రెమిడియేషన్ స్